క్లుప్తంగా

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



చిలాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బెజ్జంకి వ్యవసాయ మార్కెట్‌తో పాటు చిలాపూర్ గ్రామాల్లో ఈసెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ నిబంధల మేరకు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బెజ్జంకితో పాటు మండలంలోని గుండారం, చిలాపూర్, చిలాపూర్‌పల్లె, పోతారం, దేవక్కపల్లె, దాచారం గ్రామాల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పర్యటించి లబ్ధిదారులకు 20లక్షల రూపాయల కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



సర్పంచ్‌కు చెక్కు అందజేస్తున్న నరేశ్‌గౌడ్

ములుగు(గజ్వేల్): ప్రజలందరూ కులమతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ములుగు మండల పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్ సూచించారు. మండలంలోని కొత్తూరులో నిర్వహించే బోనాల నిర్వహణకు నరేశ్‌గౌడ్ రూ.లక్ష విరాళంగా ఆదివారం గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నరేశ్‌గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల మల్లేశ్, ఉపసర్పంచ్ ప్రభాకర్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రవి, మాజీ ఎంపీటీసీ సత్యం, నాయకులు గణేశ్, నగేశ్, సత్యనారాయణ, కుమార్, విష్ణు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి




కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

గజ్వేల్: దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో ఈనెల 28న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు మాల మహానాడు జాతీయ నాయకుడు తుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రాములు, మాల మహానాడు రాష్ట్ర నాయకులు నీరుడి స్వామిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆదివారం గజ్వేల్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సూంపల్లి కుమార్, సుంచు వెంకటేశ్, పరుశురాములు, రామస్వామి, మహేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక: దౌల్తాబాద్ మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కరపత్రాన్ని అంబేడ్కర్ యూత్ సంఘం ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌కుమార్, యాదగిరి, వెంకటేశ్, పరుశురామ్, మహేశ్, సురేందర్, శంకర్ ఉన్నారు.

అంబలి కేంద్రం, చలివేంద్రాలు ప్రారంభం



అంబలి పంపిణీ చేస్తున్న వంశీధర్‌రావు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలని కేఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తాలో అంబలి కేంద్రం, చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్యాల బాల్‌రాజు, ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొండ రాజ్‌కుమార్, ఏజాస్, ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ యూసుఫ్, కిరణ్, వెంకట్, రమేశ్, గౌరీ, గిరి, శ్రీకాంత్, రాజు, శ్రీధర్, మడూరి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటరూరల్: మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో అంబలి, చలివేంద్రాన్ని వంశీధర్‌రావు ప్రారంభించారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి
- దెబ్బతిన్న పంటల పరిశీలన



చేర్యాల(సిద్దిపేట): చుంచనకోటలో దెబ్బతిన్న వరిపైరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



హుస్నాబాద్ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్: వడగళ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, నష్టపోయిన ప్రతీ రైతుకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ వ్యవసాయాధికారులకు సూచించారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని ఆదివారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తడిసిన వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు ధాన్యాన్ని కొంటామన్నారు. రైతులు అధైర్యపడొద్దని, తడిసిన ప్రతి గింజనూ కొనేలా చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్మన్ అనిత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజనితిరుపతిరెడ్డి, అక్కన్నపేట మండల జెడ్పీటీసీ భూక్య మంగ, కౌన్సిలర్లు భాగ్యరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, నాయకులు చిట్యాల సంపత్, పిడిశెట్టి రాజు, మాలోతు బీలునాయక్ పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

చేర్యాల(సిద్దిపేట): వడగళ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చుంచనకోట, వీరన్నపేట, కడవేర్గు, పెద్దరాజుపేట, పోతిరెడ్డిపల్లి, నాగపురి గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, మండల వ్యవసాయ అధికారి ఎండీ.ఆఫ్రోజ్, ఆయా గ్రామాల ఏఈఓలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో దెబ్బతిన్న వరి, మామిడి, ఇతర పంటల వివరాలను ఆయా గ్రామాల రైతులు, సర్పంచ్‌లు, ఏఈఓలను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే అధైర్యపడొద్దని, ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, రైతుబంధు జిల్లా సభ్యుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాల్‌రాజు, ఏఈఓలు సమజాత, స్రావ్య, సారిక, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రైతులు తదితరులు ఉన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని అయినాపూర్ గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కౌలు రైతులకు కూడా పంట నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జెడ్పీటీసీ సిద్దప్ప, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, కొమురవెల్లి మల్లన్న ఆలయ చైర్మన్ భిక్షపతి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి



చిన్నకోడూరు: కస్తూరిపల్లిలో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి



సిద్దిపేటరూరల్: వరిపంటను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

హుస్నాబాద్‌రూరల్: అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని వైఎస్సార్‌టీపీ నాయకుడు అయిలేని మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాగారం గ్రామంలోని తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే ఇప్పటికే రైతుల ధాన్యం తూకం వేసేవారని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు కల్లాల్లో పోసిన ధాన్యం తడిసిపోయిందన్నారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ స్పందించి పంట నష్టం సర్వే చేయించి బాధిత రైతులకు పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు వరి పంట నేలకొరిగింది. చేతికందిన పంటలు దెబ్బతినడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం మండల వ్యవసాయ అధికారి జయంత్‌కుమార్, ఏఈఓలు దెబ్బతిన్న టలను పరిశీలించారు. సికింద్లాపూర్, కస్తూరిపల్లి, మల్లారం, గంగాపూర్, రామంచ తదితర గ్రామాల్లో 150 ఎకరాల్లో వరిపంటకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.

ఆదుకోవాలి

సిద్దిపేటరూరల్: అకాల వర్షాల కారణంగా నారాయణరావుపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను అధికారులు అంచనా వేసి ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు రాజేశం, జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేశ్‌లు డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలను వ్యవసాయాధికారులు అంచనా వేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, ఎల్లం, భూమయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

నేలరాలిన మామిడి



తీగలకుంటపల్లిలో రాలిన మామిడికాయలు

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని తీగలకుంటపల్లి, చెంచల్‌చెర్వుపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం గాలివాన బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులతో పలు గ్రామాల్లో చెట్లు విరిగిపడటంతో పాటు వైర్లు తెగిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. చేతికొచ్చిన మామిడికాయలు రాలిపోవడంతో మామిడి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యం



భూమిపూజ చేస్తున్న నాయకులు

మర్కూక్(గజ్వేల్): సబ్బండ వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పాములపర్తి గ్రామంలో రజక సంఘం భవనానికి భూమిపూజ నిర్వహించారు.రజక సంఘం భవనానికి రూ.20లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, నాచారం చైర్మన్ హరిపంతులు, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, నాయకులు కిష్టారెడ్డి, మహేశ్, శ్రీనివాస్‌గౌడ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి రన్నింగ్ అవసరం



హాఫ్ మారథాన్ పూర్తి చేసుకొని దుబ్బాకకు చేరుకున్న రన్నర్లు

దుబ్బాక: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి రన్నింగ్ ఎంతో తోడ్పతుందని దుబ్బాక సీఐ మున్నూర్ కృష్ణ అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా నుంచి దుబ్బాక వరకు సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాఫ్ మారథాన్ నిర్వహించారు. 21కిమీ దూరాన్ని రన్నర్లు 2.30 గంటల్లో పూర్తి చేయడం విశేషం. ఉదయం 5 గంటలకు రన్నింగ్‌ను ప్రారంభించిన రన్నర్లు 7.30గంటలకు దుబ్బాకకు చేరుకున్నారు. ఈ హాఫ్ మారథాన్‌లో దుబ్బాక సీఐ కృష్ణ పాల్గొని రన్నర్లకు ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలంలో మనం ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ఎంతైనా అవసరమన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే చేసే పనిని ఏకాగ్రతగా చేయొచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్సై బత్తుల మహేందర్, పోలీస్ సిబ్బంది, రమేశ్, స్వామి, వెంకట్, పరంధాములు, శ్రీనివాస్, అశోక్, వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, రన్నర్లు బాపురెడ్డి, విజయ్‌కుమార్, రవి, రాజు తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ విజయ డెయిరీతో రైతులకు మేలు

నంగునూరు(సిద్దిపేట): విజయ డెయిరీలో పాలు పోసే రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత ఉంటుందని నర్మేట డెయిరీ అధ్యక్షుడు పుప్పాల నరసింహులు అన్నారు. ఆదివారం విజయ డెయిరీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నరసింహులు, ఉపాధ్యక్షుడిగా పెంటయ్య, ప్రధాన కార్యదర్శిగా ధన్‌రాజ్, కోశాధికారిగా రవీందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రామచంద్రం, ఉప్పలయ్య, ప్రకాశ్‌రెడ్డి, చంద్రం, రాజరెడ్డి, రాములు ఎన్నికయ్యారు.

◆ వార్షికోత్సవానికి ఆహ్వానం

మిరుదొడ్డి(దుబ్బాక): రజక సంఘం ఆధ్వర్యంలో మే 4 నుంచి 6 వరకు మిరుదొడ్డిలో నిర్వహించే మడలేశ్వర సీతాలమ్మ ఆలయ పంచమ వార్షికోత్సవానికి హాజరు కావాలని కోరుతూ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఆదివారం ధర్మారంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో గల ఖబరస్తాన్ ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ముస్లింలు ఆదివారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి కోరారు.

◆ పుల్లూరు బండపై సీఐ పూజలు

సిద్దిపేటరూరల్: మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో రూరల్ పోలీస్‌స్టేషన్ సీఐ జానకీరాంరెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ వైదిక నిర్వాహకుడు కృష్ణమాచార్యులు విశ్వక్సేనారాధన, పుణ్యహవచనం, కంకణధారణ, పంచామృత అభిషేకం, చందనోత్సవ అర్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

◆ పంట నష్టం వివరాలు వెల్లడి

చేర్యాల(సిద్దిపేట): వడగళ్ల వాన కారణంగా జరిగిన పంట నష్టాన్ని ఆదివారం వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. మండల వ్యవసాయాధికారి ఎండీ.ఆఫ్రోజ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చుంచనకోటలో 1150 ఎకరాలు, నాగపురిలో 1300 ఎకరాలు, వీరన్నపేటలో 450 ఎకరాలు, కడవేర్గు, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో 1430 ఎకరాలు, పెద్దరాజుపేటలో 400 ఎకరాలు, దొమ్మాటలో 13 ఎకరాల్లో వరిపంటలకు నష్టం వాటిల్లినట్లు తమ అంచనాలో తేలినట్లు వెల్లడించారు. ఈ వివరాలను జిల్లా అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు.

◆ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా నాగరాజు

చిన్నకోడూరు(సిద్దిపేట): బీజేపీ ఐటీ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా చిన్నకోడూరు మండలానికి చెందిన ముచ్చర్ల నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఐటీ, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణలు నియామకపత్రం అందజేశారు. నాగరాజు విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

◆ ఆర్ఎంపీ కుటుంబానికి సాయం

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన వడ్డేపల్లి వేంకటేశం అనే ఆర్ఎంపీ వైద్యుడు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబానికి కోహెడ మండల ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదివారం 30వేల రూపాయల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రాంచంద్రం, పరంధాములు, శ్రీకాంత్‌చారి, రాములు, జగన్‌యాదవ్, సదానందం, చంద్రమౌళి, ఓంకార్, రాజేందర్‌రెడ్డి, సారయ్య ఉన్నారు.

◆ నీలకంఠ సమాజం కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట పట్టణ నీలకంఠ సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం జిల్లా కేంద్రంలోని నీలకంఠ ఆలయంలో జరిగింది. అధ్యక్షుడు గుండ్ల యోగేశ్వర్‌తో పాటుగా కార్యవర్గ సభ్యులు ప్రామాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మంత్రి హరీశ్‌రావు ఆలయ సంఘ అభివృద్ధికి చేయూతనందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో అఖిల భారత నీలకంఠ సమాజం అధ్యక్షుడు కడవేర్గు నరసింహులు, పట్టణ నీలకంఠ సమాజం మాజీ అధ్యక్షుడు లక్ష్మిరాజం పాల్గొన్నారు.

◆ బొడ్రాయి నిర్మాణానికి భూమిపూజ

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో సర్పంచ్ బైరగోని పుష్పలీల, వైస్ ఎంపీపీ మజ్జిక మొగిలి ఆదివారం బొడ్రాయి నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేశ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బైరగోని శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

గజ్వేల్‌రూరల్: నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఏఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధు అన్నారు. ఆదివారం గజ్వేల్‌లోని వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నెల 25 పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల అనంతరం గజ్వేల్‌లోని మహతీ ఆడిటోరియంలో జరిగే సమ్మేళనానికి గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

◆ ఘనంగా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని మల్లుపల్లిలో రేణుకా ఎల్లమ్మ ఆలయ పంచమ వార్షికోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గౌడ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా రాత్రి గ్రామ దేవతలకు డప్పు చప్పుళ్లు, పోతరాజుల నాట్యాల మధ్య ఉత్సాహంగా బోనాలను ఊరేగించారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



అమ్మవారికి పూజలు చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

నంగునూరు(సిద్దిపేట): బద్దిపడగలోని పోచమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు, పెద్దలు పసుపు నీళ్లతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ప్రశాంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కొండల్‌రెడ్డి, ఎంపీటీసీ జ్యోత్స్న, రమేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పరామర్శ

కొండపాక(గజ్వేల్): కొండపాకలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబోయిన లక్ష్మినారాయణ కుటుంబాన్ని ఆదివారం మంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ మాధురీ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో దుబ్బాక సస్యశ్యామలం

ఎంపీ ప్రభాకర్‌రెడ్డి



జప్తిలింగారెడ్డిపల్లి రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

తొగుట(దుబ్బాక): సీఎం కేసీఆర్ ముందుచూపుతో నిర్మించిన మల్లన్న సాగర్ రిజర్వాయర్‌తో దుబ్బాక ప్రాంతం పచ్చని పంటలతో కళకళలాడుతోందని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చెరువులు, వాగులు వంకలు గోదావరి జలాలతో నిండుకుండను తలపిస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. దుబ్బాక ప్రాంతంలోని కూడవెల్లి వాగు వేసవిలో జలకళను సంతరించుకుందన్నారు. మల్లన్నసాగర్ నిర్మాణ సమయంలో దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేయించేందుకు సీఎం కేసీఆర్ రూ.40కోట్లు మంజూరు చేశారన్నారు. తొగుట మండలంలోని రోడ్ల మరమ్మతులు త్వరలో పూర్తి చేస్తామన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

మండలంలోని కాన్గల్‌లో తెలంగాణ ఉద్యమకారుడు మరుపల్లి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబాన్ని ఆదివారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించి, రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా గుడికందులలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ భైండ్ల రామస్వామి, బీఆర్ఎస్ నాయకుడు రామారం గోపాల్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను పరామర్శించారు. అనంతరం జప్తిలింగారెడ్డిపల్లి రోడ్డు మరమ్మతులను ఎంపీ పరిశీలించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య, సర్పంచ్‌లు ఎల్లం, మల్లయ్య, ప్రేమలా చంద్రారెడ్డి, జ్యోతిమల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర్‌చారి, పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణారెడి, వైస్ చైర్మన్ యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు అరుణ్‌కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు



ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



ఎమ్మెల్యే రఘునందన్‌రావును సన్మానిస్తున్న సంఘం సభ్యులు

దుబ్బాకటౌన్: దుబ్బాక పట్టణంలోని అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల ఉత్సవం వైభవంగా జరిగింది. అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం అర్ధరాత్రి నుంచి బోనాల ఊరేగింపు ప్రారంభమై ఆదివారం తెల్లవారుజాము వరకు జరిగింది. మహిళలు తమ ఇళ్ల నుంచి ఆలయం వరకు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నైవేద్యంతో మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు, దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సతీశ్‌రెడ్డిలు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు ఆస చిన్న ముత్యంతో పాటు నాయకులు ఎంపీ, ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానించారు. ఆలయ అభివృద్ధికి ఎంపీ, ఎమ్మెల్యేలు తమవంతుగా విరాళాలు అందించారు. అమ్మవారి దయతో ప్రజలంతా చల్లగా ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, కౌన్సిలర్లు ఆస యాదగిరి, ఆస సులోచనతో పాటు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



నంగునూరు: గురువులతో పూర్వ విద్యార్థులు

నంగునూరు(సిద్దిపేట): మండలంలోని పాలమాకుల ఉన్నత పాఠశాలలో 1985–86 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి స్నేహితులు ఒకే చోట కలుసుకోవడంతో స్కూల్ ప్రాంగణం ఆనందంతో వెల్లివిరిసింది. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు గోపాలకృష్ణమూర్తి, రాజిరెడ్డి, నరసింహారెడ్డి అంజయ్యలను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి ఎల్లంకి దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఎల్లంకి విద్యా సంస్థల నుంచి ప్రతి ఏటా గోల్డ్‌మెడల్ అందజేస్తున్నామన్నారు.

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ఆకునూరు జెడ్పీహెచ్ఎస్‌లో 1989–90 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. పట్టణ కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో 33 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులంతా ఒకచోట కలిశారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. వీరభద్ర గార్డెన్‌లో 1965–66 సంవత్సరంలో పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తమకు విద్యాబోధన చేసిన గురువులను సన్మానించారు.



చేర్యాల(సిద్దిపేట): ఆత్మీయ సమ్మేళనంలో గురువులతో విద్యార్థులు



చేర్యాల(సిద్దిపేట): గురువులను సన్మానిస్తున్న విద్యార్థులు

బసవేశ్వరుని ఆశయ సాధనకు కృషి చేయాలి



గజ్వేల్‌లో విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



కొమురవెల్లి(సిద్దిపేట): బసవేశ్వరునికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: బసవేశ్వరుని ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరముందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(టీఎస్ఎఫ్‌డీసీ) చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం బసవేశ్వరుని జయంతి సందర్భంగా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం ఆధ్వర్యంలో గజ్వేల్‌లోని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమసమాజ స్థాపనకు బసవేశ్వరుడు కొనసాగించిన కృషి మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, జెడ్పీటీసీ మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దిన్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, లింగ బలిజ సమాజం నాయకులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో..

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో విశ్వగురు బసవేశ్వర జయంతిని ఆలయ అధికారులు, అర్చకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ రాజగోపురం వద్ద ఉన్న బసవేశ్వర విగ్రహానికి పూలవేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, అడిషనల్ డీసీపీ సందెపోగుల మహేందర్, ఆలయ చైర్మన్ గీస భిక్షపతి, ఆలయ పాలక మండలి సభ్యులు, ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

వర్గల్(గజ్వేల్): మండల కేంద్రం వర్గల్‌లో బసవేశ్వర విగ్రహ ఏర్పాటుకు ఆదివారం జెడ్పీటీసీ బాలూయాదవ్, సర్పంచ్ గోపాల్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వీరభద్రయ్య, బాపురాజు, లింగం, కృష్ణారెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.